నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ | బుధవారం | 20 | ఆగస్టు | 2025

నిర్వాసిత పేదల భూములలో అక్రమాలను అరికట్టాలి

విఆర్ పురం నవభూమి :టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు నాయకత్వంలో టిడిపి, వైసిపి,జనసేన, బిజెపి పార్టీలకు చెందిన అఖిలపక్ష ప్రతినిధి బృందం విఆర్ పురం తహసిల్దార్ ను కలిసి ఈ క్రింది డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. 1) గిరిజన సంఘం(సిపిఎం) ఆధ్వర్యంలో లక్ష 15 వేలు పొందిన భూములపై అక్రమంగా పెట్టిన జెండాలను వెంటనే తీయించాలి. 2) అక్రమాలకు పాల్పడిన వారిపై సట్టారీత్యా చర్యలు ఉంటాయని, భూ అక్రమాలకు పాల్పడు వద్దని, మండల ప్రతినిధి బృందం కోరడమైనది. 3) భూ అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గిరిజనేతలకు రక్షణ కల్పించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, వైసిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి చిక్కుల బాలకృష్ణ, టిడిపి నాయకులు గొంది చంద్రయ్య (సొసైటీ చైర్మన్), జనసేన మహిళ మండల అధ్యక్షురాలు బాగుల ప్రమీల,బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉయిక రత్తయ్య, గిరిజన మోర్చా డివిజన్ నాయకులు సొంది నాగేశ్వరరావు,కారం ధరయ్య (మాజీ అసెంబ్లీ కో కన్వీనర్), వైసీపీ జిల్లా నాయకులు బొడ్డు సత్యనారాయణ, వైసీపీ మండల యూత్ లీడర్ మోడెం నరేష్, మండల ఎస్సి సెల్ నాయకులు చీమల కాంతారావు, వైసీపీ మండల నాయకుడు పెట్ట రాజు, వైసీపీ మండల నాయకులు మాచర్ల వెంగళరావు, జనసేన మండల కార్యదర్శి బాగుల అంజనరావు, టిడిపి నాయకులు శేఖర్, బొర్ర కామేశ్వరి జిల్లా కార్యదర్శి, జిల్లా నాయకులు కడుపు వెంకటరమణ, కడుపు రాజు జిల్లా నాయకులు, రైతు కోట్ల అప్పారావు, బుర్ర రాంబాబు, ముత్యాల చక్రపాణి, ముత్యాల ఐ పతి, ముత్యాల సత్యనారాయణ, కాపారపు ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గోపన్నపాలెంలో బాల గణేష్ ఉత్సవాలు ఏర్పాటుకు చర్యలు

దెందులూరు ఆగస్టు 19 నవభూమి : మండలంలోని గోపన్నపాలెం గ్రామంలో శ్రీగణపతి నవరాత్రులు 8వ వార్షికోత్సవలకు ఏర్పాట్లు ప్రారంభించారు మంగవారం బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో పనులను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు యస్వంత్ మాట్లాడుతు ఈ నెల 27 నుండి 4వ తేదీ వరకు మహోత్సవలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అని స్పష్టంచేసారు భక్తులు అందరూ మాకు సంహరించి మహోత్సవలు జయప్రదం చెయ్యాలి అని కోరుకుంటున్నాము అని అన్నారు.యస్వంత్ కుమార్ బాల గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మండూరులో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడి శారద

దెందులూరు ఆగస్టు 19 నవభూమి :ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ శిశు క్షేమ శాఖ జిల్లా పిడి పి శారద అన్నారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం మండూరు గ్రామంలోని అంగన్వాడి కోడ్ నెంబర్ 168లో సూపర్వైజర్ పార్వతి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా పిడి పి శారద పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని రుచి చూశారు. అనంతరం కోడ్ నెంబర్ 166 సెంటర్ ను కూడా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాలను వ్యక్తిగత పరిశుభ్రత పరిశుభ్రంగా ఉంచాలని అంగన్వాడీ టీచర్లు లత కుమారి, విజయలక్ష్మి లకు వారు సూచించారు. పిడి శారద వెంట సెక్టార్ సూపర్వైజర్ పార్వతి ఉన్నారు

మాదేపల్లిలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు

దెందులూరు ఆగస్టు 19 నవభూమి : పారిశుద్ధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మాదేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏలూరి సుమలత అన్నారు.మంగళవారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణ పనులు పరిశీలించిన పంచాయతీ కార్యదర్శి ఏలూరి సుమలత పారిశుద్ధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుమలత మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ పంచాయతీ కి చెల్లించవలసిన పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని సుమలత కోరారు.వర్షాకాలంలో ఇంటి చుట్టూ మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం

అనంతపురం,ఆగస్టు 19నవభూమి: బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఈగిల్ క్లబ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ హనుమంత్ ముఖ్య అతిథిగా హాజరై, మాదక ద్రవ్యాల వాడకంతో కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. ప్రదీప్ కుమార్ గారు మాట్లాడుతూ – “విద్యార్థులు సమాజంలో అవగాహన కల్పించే మార్గదర్శకులు కావాలి. నిషేధిత పదార్థాల వాడకాన్ని అరికట్టడంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ముందుండాలి” అని విద్యార్థులను ప్రేరేపించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ %–% “మాదకద్రవ్యాలు దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయి. యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించాలి. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకుని, ఇతరులకు కూడా మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. వెంకట నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు “మాదకద్రవ్యాలకు దూరంగా – సమాజానికి దగ్గరగా” అనే ప్రతిజ్ఞ చేశారు.

చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్" అనే థీమ్‌పై జాతీయ స్థాయి పురస్కారానికి

ఎంపికైన వజ్రకరూరు సర్పంచ్

అనంతపురం,ఆగస్టు 19 నవభూమి బ్యూరో: భారత నాణ్యత మండలి' దేశంలోని సర్పంచు లకు ఆన్లైన్లో నిర్వహించే 'సర్పంచ్ సంవాద్' పోటీల్లో అనంతపురం జిల్లా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మంద్ల మోనాలీసా జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. జాతీయ స్థాయి గుర్తింపును పొందడం పట్ల అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు వజ్రకరూరు సర్పంచ్ ఎం.మోనాలిసాకు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి, ఐఏఎస్ అభినందనలు తెలియజేశారు.జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికైన వజ్రకరూరు సర్పంచ్ :క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జులై మాసానికి ఉత్తమ సర్పంచ్‌గా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మంద్ల మోనాలీసా ఎంపికైంది.ఈ సందర్భంగా వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మంద్ల మోనాలీసా మాట్లాడుతూ తాను నిత్యం పట్టణంలో ఉన్న పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల తనిఖీకి వెళుతున్నానని తెలిపారు. ఇమ్యునైజేషన్ కార్యక్రమాల్లో పాల్గొనడం, ఇంటిగ్రేటెడ్, ఎస్సి బాలికల హాస్టల్స్, మోడల్ స్కూల్ హాస్టల్ ని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. సాయంకాలం స్టడీ అవర్స్ ని, మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్నానని, నిత్యం పాఠశాలల్లో, మోడల్ కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అవుతూ బాల్య వివాహాల నష్టాల గురించి, చదువుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు, ప్రస్తుత పరిస్థితుల గురించి అవగాహన కల్పిస్తుంటామని తెలిపారు. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సర్పంచ్ సంవాద్ యాప్ ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై జులై మాసానికి సంబంధించి 1:30 నిమిషాల నిడివి గల వీడియో ద్వారా తాము పాల్గొన్న కార్యక్రమాల వివరాలు జులై 31వ తేదీలోపు అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి జూలై మాసానికి సంబంధించి జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైనట్లు ఫోన్ రావడం జరిగిందన్నారు. మొదటి స్థానంలో జాతీయ స్థాయి పురస్కారం ఎంపికవడం పట్ల 35 వేల రూపాయల బహుమతిని అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు జిల్లా యంత్రాంగం ఇచ్చిన సూచనలతో తాను అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.జాతీయ స్థాయి గుర్తింపును పొందడంతో జిల్లా కలెక్టర్ మరియు వజ్రకరూరు సర్పంచ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు :జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన "సర్పంచ్ సంవాద్" పోటీలో చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ అనే థీమ్‌పై క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి జాతీయ స్థాయి గుర్తింపును పొందడంలో ప్రశంసనీయమైన విజయాన్ని సాధించినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మరియు వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఎం.మోనాలిసాకు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సూర్య కుమారి, ఐఏఎస్ హృదయపూర్వక అభినందలు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మరియు వజ్రకరూరు సర్పంచ్ ను అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ లేఖ పంపించారు.

అందులో అనంతపురం జిల్లాలో బాలలకు అనుకూలమైన పాలన దిశగా పంచాయతీని మార్గనిర్దేశం చేయడంలో మరియు మద్దతు ఇవ్వడంలో జిల్లా యంత్రాంగం యొక్క ప్రభావవంతమైన నాయకత్వాన్ని ఈ విజయం ప్రతిబింబిస్తుందని రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ తెలిపారు. నిరంతర మార్గదర్శకత్వం సమన్వయం ద్వారా, జిల్లా యంత్రాంగం గ్రామంలో బాలలకు అనుకూలమైన కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, బాలల విద్య, బాల్య వివాహాల నివారణ, బాల కార్మికులు మరియు బాల యాచక నిర్మూలన పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ఫిట్‌నెస్ మరియు యోగా కార్యక్రమాలను ప్రోత్సహించడం వంటి మిషన్ వాత్సల్య లక్ష్యాలను చురుకుగా ప్రోత్సహిస్తోందని రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పేర్కొన్నారు.అంతేకాకుండా జిల్లా కలెక్టర్ మద్దతుతో అనంతపురం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు %+.ా.వీం.చీశీ%.1 (బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీలు) మరియు %+.ా.వీం.చీశీ.31 ఽ% 39 (బాల్య వివాహాల నివారణ) వంటి కీలకమైన బాలల రక్షణ చట్టాలను అమలు చేస్తున్నాయని, ఇది రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఒక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ కృషిని కొనియాడారు.అనంతపురం జిల్లాను ఆదర్శవంతమైన బాలల, బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలనే దార్శనికతకు అనుగుణంగా, బాలల స్నేహపూర్వక కార్యకలాపాలను అమలు చేయడానికి గ్రామాలు మరియు మునిసిపాలిటీలకు మార్గనిర్దేశం చేయడంలో మరియు వాటిని బాలల, బాల్య వివాహ రహిత గ్రామాలుగా ప్రకటించడానికి కృషి చేయడంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చురుకైన పాత్ర పోషించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ పేర్కొన్నారు.

పామాయిల్ రైతుల ప్రయోజనాలు కాపాడాలి

◆ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి

దెందులూరు ఆగస్టు 19 నవభూమి: దేశీయ రిఫైనింగ్ పెరిగేలా, వినియోగదారులకు ధరలు తగ్గేలా చూస్తూ, రైతులు తమ పంటకు సరైన ధర పొందేలా చూడటం కోసమే ముడి పామాయిల్ పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తగ్గించడం జరిగిందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. పామాయిల్ సహా క్రూడ్ వంట నూనెలపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తగ్గించడం వల్ల ఆయిల్ పామ్ రైతులపై పడుతున్న ప్రభావం గురించి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు.గతంలో తీసుకొచ్చిన డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ విధానంలో కొన్ని లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేస్తున్నామని, అదే సమయంలో భారతదేశం తన వంట నూనెలలో సుమారు 60% దిగుమతులపై ఆధారపడి ఉండటం వల్ల, అంతర్జాతీయ మార్కెట్ రేట్లకు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయని మంత్రి చెప్పారు. సోయాబీన్, పామ్ ఆయిల్ వంటి నూనెలపై %దీజణ% తగ్గించడం ద్వారా, వంట నూనెల ధరలపై ఉన్న ద్రవ్యోల్బణ ఒత్తిడిని తగ్గించడం, దేశీయ రిఫైనరీల వినియోగాన్ని పెంచడం, స్థానిక వంట నూనె రిఫైనింగ్ పరిశ్రమను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద వెల్లడించారు. దేశీయ పరిశ్రమలు ముడి పామాయిల్‌ను తక్కువకే దిగుమతి చేసుకుని ఇక్కడే ప్రాసెసింగ్ చేయటం వల్ల, పామ్ స్టెరిన్, పామ్ ఫ్యాటీ యాసిడ్ డిస్టిలేట్స్ వంటి ఉప ఉత్పత్తుల లభ్యత పెరిగి వాటి ధరలు అందుబాటులోకి వచ్చి, ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (%ఖీవీజ+%) పరిశ్రమకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీని వలన గృహ మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు.నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ (%చీవీజూ-ఝ్రా%) కింద, ఆయిల్‌పామ్ ఎక్కువగా పండిస్తున్న ఏలూరు జిల్లాతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ఆయిల్ పామ్ రైతులకు సమగ్ర మద్దతు ప్యాకేజీ అందిస్తున్నామని, ఇందులో మొక్కలు నాటడం, అంతర పంటల ప్రోత్సాహం, నీటిపారుదల, యాంత్ర సామగ్రి అందించడం, నర్సరీలు, విత్తన తోటలు మరియు ప్రాసెసింగ్ మిల్లులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించటం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని మంత్రి చెప్పారు. ఏలూరు జిల్లాతో సహా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా %జూజూ% సిఫార్సు చేసిన ఫార్ములా ఆధారంగా, నూనె వెలికితీత నిష్పత్తి (%ాజు=%) మరియు కెర్నల్ నట్ ధర వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆయిల్‌పామ్ గెలల (%ఖీఖీదీ%) ధరను ప్రకటిస్తుంది. నోటిఫైడ్ ఫ్యాక్టరీ జోన్ పరిధిలోని పరిశ్రమలు రైతుల నుండి ఈ ధరకే ఆయిల్‌పామ్ గెలలను కొనుగోలు చేస్తాయని, కాబట్టి రైతులు ఆందోళన చెందనవసరం లేదని కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద స్పష్టం చేశారు.ం

ఓటు చోర్-గద్దె చోర్

◆ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహామూర్తి

◆ ఓట్ల దొంగలు గద్దే దిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తాం

దెందులూరు ఆగస్టు 19 నవభూమి : ఓట్ల దొంగలు గద్దె దిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేస్తామని ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ ఆదేశాలతో ఓట్ చోర్ -గద్దె చోర్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. మంగళవారం దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి మాట్లాడుతూ భారతదేశం తలదించుకునే పరిస్థితిలు మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రాబోతున్నాయి అని ఆలపాటి నరసింహమూర్తి తెలిపారు. ప్రజా స్వామ్యంలో అనేకమైన రాజకీయ పార్టీలు ఉండటం సహజం, అవి ప్రాంతీయ పార్టీలు కావచ్చు, జాతీయ పార్టీలు కావచ్చు, రాష్ట్రంలో అనేక పార్టీలు ఉండవచ్చు ఆ పార్టీలో నీతి నిజాయితీ గల నాయకులు ఉండవచ్చు కానీ ఎలక్షన్ లో ఓట్లు ఏపించుకొని అధికారంలోకి రావడం అనేది మన సాంప్రదాయం లో ఉన్న రాజకీయ విధి కానీ రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగం కల్పించేలా దేశంలో ఓట్లపై చర్చ జరుగుతుందని ఓటర్ ఏ పార్టీకి ఓటు వేసాడో తెలుసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అందుకు విరుద్ధంగా, ఓట్లు అధికార పార్టీకి అనుకూలమైన ఓటర్ ను ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలకు ఓట్లు వేసే వాళ్ళతో ఓట్లు వేపించుకుని గద్దెన ఎక్కాలని దుర్భివృద్ధితో ఉన్న పార్టీలు మన దేశానికి ఏ మాత్రం అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ ఉన్నత స్థాయి కలిగిన న్యాయస్థానమే తెలిపిందని అన్నారు. అన్ని రకాల ప్రజలకు మంచి జరగాలంటే అటు కేంద్రంలో రాహుల్ గాంధీ, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వస్తే దేశంలో మన్మోహన్ సింగ్ లాంటి మంచి పాలన రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి లాంటి అత్యున్నతమైన దేవుడి పాలన అందిస్తామని ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. ప్రజలందరూ రాహుల్ గాంధీకి కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించాలని మరల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అందిస్తుందని మంచి నీతివంతమైన పాలనను అందిస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓట్ల దొంగలను గద్దె దిగే వరకు శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తామని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి మీడియా ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆలపాటి నర్సింహూర్తి అన్నారు

రైతులకు యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలి

యూరియా కొరత పట్ల అధికారులు ఉదాసీనత వ్యవహరిస్తే ఉపేక్షించం

దెందులూరు, ఆగస్టు 19 నవభూమి:దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వెల్లడి..దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు , అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు సత్వరమే వాటినే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులతో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఎట్టి పరిస్థితుల్లో యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలని , గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పెదపాడు మండలంలో యూరియా కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని సత్వరమే రైతులకు సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కొరత ఏర్పడి రైతులు అసౌకర్యానికి గురవుతున్న కూడా వారి సమస్యను పరిష్కరించకుండా అధికారులు ఉదాసీనత వ్యవహరిస్తే అటువంటి చర్యలను ఉపేక్షించమని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

సీతంపేట గోపన్నపాలెం గ్రామాల్లో పోలం పిలుస్తుంది కార్యక్రమం

దెందులూరు ఆగస్టు 19 నవభూమి : రైతులు ప్రభుత్సవం అందించే. సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ముందుకు వెళ్లాలని దెందులూరు వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం దెందులూరు మండలం సీతపేట గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాయుడు ఉద్యానవ శాఖ అధికారి బి కరణ్ వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వాపన పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పామాయిల్ నిమ్మ, అరటి తోటలో రైతులతో మాట్లాడి రైతులకు ప్రభుత్వ పథకాలు పంటల్లో వచ్చే వ్యాధులపై వ్యవసాయ శాఖ మరియూ ఉద్యానవనశాఖ అధికారులు అవగాహన కలిగించారు

కొత్తపేటలో ఘనంగా శ్రీ పరమటమ్మ జాతర

దెందులూరు ఆగస్టు 19 నవభూమి : ఏలూరు స్థానిక కొత్తపేట పాత నీళ్ల ట్యాంకు ఆవరణలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ పరమటమ్మ (గువనాలమ్మ) పోతురాజు బాబు జాతర మహోత్సవములు మంగళవారం నాడు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డప్పులు వాయిద్యాలతో 58 మంది మహిళా భక్తులు పసుపు,కుంకుమ,వేపాకులతో కూడిన కళాశాలతో అమ్మవారికి జలాభిషేకం పోశారు.శ్రీ పరమటమ్మ ఆలయాన్ని అరటి చెట్టెలు వేపాకు మామిడి తోరణాలతో వివిధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు.41,42 43 డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.కొత్తపేట అంతట పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి మహోత్సవం గురువారం వరకు కొనసాగుతుందని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.

నవభూమి
www.navabhoomi.in
6
విజయవాడ
బుధవారం
20 | ఆగస్టు | 2025

గుండుగొలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , భీమడోలు అర్జావారిగూడెంలో

దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

దెందులూరు ఆగస్టు 19 నవభూమి: దోమలతో బహుపరాక్ గా ఉండాలని దోమ కాటు చాలా ప్రమాదకరమని దోమల నిర్మూల ప్రజలు భాగస్వాముతోనే సాధ్యపడుతుందని ఏలూరు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు, పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మితనూజా సూచించారు స్థానిక లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడటం వల్ల వర్షపు నీరు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉండటం వల్ల మనకు ఎక్కువగా హానిచేసి డెంగ్యూ దోమ,మలేరియా దోమ మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి ప్రజలు వారాల పైబడి తొట్లలో నీళ్లు నిల్వ ఉంచరాదని డ్రమ్ములో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండరాదని నీటి నిల్వ ప్రాంతాల్లో మూతలు పెట్టుకోవాలని ఇంటి పరిసరాలు వర్షపు నీరు నిలవడం చూసుకోవాలని వాడేసిన కొబ్బరి బొండాలు టైర్లు కుండ పెంకులు, పగిలిపోయిన ప్లాస్టిక్ వస్తువులు చెత్త బండిలో వెయ్యాలని సూచించారు,. ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు, దోమల ప్రజలకు అవగాహన కల్పించారు కరపత్రాలు పంపిణీ చేశారు నీటి నిల్వ ప్రాంతాలలో ఎబేట్ ద్రావణం పిచికారి చేయించారు 50 గృహాలలులో పైరత్రమ్ మందు స్ప్రేయింగ్ చేయించారు ఈ కార్యక్రమములో హెల్త్ సూపర్వైజర్ రామకృష్ణ , కరుణ హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు, మురళి, శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్త చంద్రకళ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

రాజుపల్లిలో 'పాలం పిలుస్తుంది' కార్యక్రమం

పెద్దపంజాణి నవ భూమి న్యూస్ ఆగస్టు 19: పెద్దపంజాణి మండలం నందు వ్యవసాయశాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రాజుపల్లి గ్రామంలో కుల పిలుస్తుంది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జై. మురళీధర్ మాట్లాడుతూ రైతులు పంటలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించడంతోపాటు గ్రామ సమీపంలో వ్యవసాయ పంటలను పరిశీలించారు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శివ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ డబ్బులు జమ్మ గాని రైతులు ఈనెల 20వ తేదీ వరకు రైతసేవ కేంద్రాలను గ్రీవెస్ రిజిస్టర్ చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ ఓ హేమలత, సిరికల్చర్ ఏఏస్ఓ జీవీఎస్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి రిజ్వానా, వీఆర్వో కృష్ణంరాజు, రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ చంద్ర నాయక్, రెడ్డమ్మ, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, ఎస్ వి నాగిరెడ్డి, మంజునాథ రెడ్డి,రాజేష్ రెడ్డి, రెడ్డప్ప, కృష్ణప్ప. మరియు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఏర్పాటుకు పరిశీలకుల నియామకం

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సైదా

ఒంగోలు, ఆగస్టు 19(నవభూమి): ప్రకాశం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కార్యక్రమం వేగవంతం అవుతోంది. ఏపీసీసీ అధ్యక్షులు వై.ఎస్. షర్మిళ ఆదేశాల మేరకు జిల్లాలోని 34 మండలాలు, ఐదు మున్సిపాలిటీలు, ఒక నగర పంచాయతి, ఒంగోలు నగరానికి సంబంధించిన 40 కమిటీల ఏర్పాటు కోసం 25 మంది పార్టీ సీనియర్ నాయకులను పరిశీలకులుగా నియమించారు అని జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు.అలాగే నలుగురు సీనియర్ నాయకులతో జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. దీనికి బొడ్డు సతీష్ చైర్మన్‌గా, షేక్ రసూల్, సుదర్శి రవి, కె.కృష్ణబాబు సభ్యులుగా ఉన్నారు.ఈ నెల 25న ఒంగోలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు, పరిశీలకులు, అధ్యక్షులు, జిల్లా నాయకులతో సమీక్షా సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి గణేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు సత్యేంద్రబాబు తదితరులు హాజరు కానున్నారు జిల్లా అధ్యక్షులు సైదా తెలిపారు.

రాజుపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 19:మండలంలోని రాజుపల్లి పంచాయతీ కమ్మినయనపల్లి అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జై. మురళీధర్, ఆయన మాట్లాడుతూ పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిల్లల పట్ల ఎల్లప్పుడూ జాగ్రత వహించాలి అని తెలియజేశారు మరియు అంగన్వాడి సిబ్బంది యొక్క హాజరు పట్టికను పరిశీలించారు ఆయనతోపాటు వ్యవసాయ శాఖ ఏడి శివకుమార్ , వ్యవసాయ శాఖ అధికారి హేమలత, పంచాయతీ కార్యదర్శి రిజవానా, నాయకులు భాను ప్రతాప్ రెడ్డి, మంజునాథ రెడ్డి పాల్గొన్నారు

పి-4తో పేదల జీవితాల్లో మార్పును సమూల్యమైన తీసుకొద్దాం

మర్రిపాడు నవభూమి న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పథకాన్ని మర్రిపాడు మండల వ్యాప్తంగా పలు గ్రామాల పరిధిలో దాతలు, పేదల మధ్య అనుసంధాన కర్తగా నూటికి నూరు శాతం ఆచరణ సాధ్యం చేసి పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు ఆర్డీఓ పావని చేస్తున్న కృషి ని ప్రజలు హర్షిస్తున్నారు. %ూ%4 పథకంతో పేదరికాన్ని రూపుమాపి అసమానతలు లేని సమాజాన్ని తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టాడు ఈ పథకం కింద పలు గ్రామాలలో ధనవంతులు పేదకుటుంబాలను దత్తత తీసుకొని వారిని సామాజికంగా అభివృద్ధి పదంలో నడిపి వారి జీవితాలను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకు వచ్చి పసిడి వెలుగులు నింపడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం.అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నతాధికారులకు పథకం అమలు బాధ్యతలను అప్పగించింది.%ూ%4 పథకాన్ని విజయవంతం చేయుట ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చి ముఖ్యమంత్రి తన పై పెట్టుకున్న నమ్మకాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి సత్ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలను అమలుపరుచుట ద్వారా మండల వ్యాప్తంగా %ూ%4 అమలులో తగిన గుర్తింపు తీసుకు వచ్చేందుకు ఆర్డీఓ పావని ప్రణాళిక బద్దంగా చేస్తున్న కృషిని డివిజన్ ప్రజానీకం కొనియాడుతున్నారు.%ూ%4 పథకాన్ని విజయవంతం చేసి అన్ని గ్రామాలలో పేదవారికి బంగారు కుటుంబాల కింద ఔత్సాహికులకు దత్తత ఇప్పించి కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు ఆర్డీఓ ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారు.

20న రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

- అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురం, ఆగస్టు 19 నవభూమి: ఈనెల 20వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 20వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను అమరావతి నుంచి వర్చువల్ గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతపురం జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ నుంచి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా పరిశ్రమల యాజమాన్యాలు, తదితరులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం అన్ని రకాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఆవిష్కరణ, స్టార్టప్‌లు, నైపుణ్య అభివృద్ధి, ఉపాధి సృష్టిని ప్రోత్సహించే లక్ష్యంతో, సిలికాన్ వ్యాలీ తరహా

ఇకోసిస్టమ్‌ను సృష్టించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (%=×న%) లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి వంటి నగరాలతో పాటు అనంతపురం ఒక కీలక కేంద్రంగా ఎంపికైందన్నారు. ఈ సెంటర్ లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సెంటర్ వద్ద నాటిన మొక్కలను సంరక్షించాలని హార్టికల్చర్ డిడికి సూచించారు. సెంటర్ లో ఇంటర్నెట్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవనాయుడు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, నగర పాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, ఎస్కే యూనివర్సిటీ అధికారి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీలు విత్తనాలు పంపిణీ

పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 19: పెద్దపెల్ల మండలంలోని రాజు పల్లి గ్రామంలో పశు సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మొక్కజొన్న మరియు సి ఎస్ హెచ్ 24 జొన్న విత్తనాలు సబ్సిడీ ధరకు రాజు పల్లి రైతు సేవా కేంద్రం నందు ఐదు కేజీలు ప్యాకెట్ మొక్కజొన్న 340 రూపాయలు గాను ప్రభుత్వ సబ్సిడీ 255 రూపాయలు ఫోను రైతు వాటా 85 రూపాయలు. సి ఎస్ హెచ్ 24 జొన్న 5 కేజీలు ప్యాకెట్ 460 రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ 345 రూపాయలు రైతు వాటా 115 రూపాయలు చెల్లించి విత్తనాలు రైతులకు అందుబాటులో కలవని వెటర్నరీ అసిస్టెంట్ భాను కోరారు

లంక గ్రామాలలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:ఆర్డీవో మాధవి

అమలాపురం ఆగస్టు 19: (నవభూమి ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో జోరుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం కావాలని జిల్లా రెవిన్యూ అధికారి కొత్త మాధవి . పేర్కొన్నారు. మంగళ వారం కోనసీమ జిల్లాలోని మండల పరిధిలోని లంక గ్రామాలైన తానేలంక, గురజాపు లంక సమీపంలో మామిడి కుదురు మండలం అప్పనపల్లి కాజు వే పాయింట్, అప్పనపల్లి రేవు ముంపు సంభవించే ప్రభా వి త ప్రాంతాలలో ముమ్మిడివ రం మండలం రాజు పాలెంలో అక్రమ చేపల చెరువు తవ్వ కాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తూ అధి కారులతో కలిసి పర్యటించి ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి స్థానికంగా ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావర ణశాఖ, ప్రభుత్వ అధికారులు ఇచ్చే ముందస్తు హెచ్చరికల కనుగుణంగా అన్ని మెలకువ లు ముందస్తు జాగ్రత్త చర్యలు పాటిస్తూ ప్రాణ ఆస్తి నష్టాలను జరక్కుండా అప్రమ త్తంగా ఉండాలన్నారు. సాయంత్రానికి మొదటి హెచ్చరిక వేలువడే అవకాశం ఉందని కావున పంచాయతీ రాజ్ రెవెన్యూ పోలీస్ అధికా రులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు .ముంపు . గురైన ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులకు సూచించారు నివసించే గృహం స్థితిగతులు పరిగణనలో తీసుకొని ఏదైనా ఇబ్బం దులు ఉంటే సురక్షి తమైన ఎత్తైన ప్రాంతాలలో తాత్కాలిక నివాసం ఏర్పరచు కోవాలన్నారు. ముంపు ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు చేరుకునేందుకు బోట్లు ప్రభుత్వ పరంగా ఏర్పా టు చేయడం జరిగిందని, లైఫ్ జాకెట్లు ధరించి బోట్లలో ప్రయా ణించాలని గజ ఈతగాళ్లు రక్షక భటులు ముంపు ప్రాంతాల లో సహాయ సహకారాలు అంది స్తారన్నారు. కనీస ఆహారం, నివాసం నుండి ఎత్తైన, సురక్షిత ప్రాంతాలకు వెళ్లడానికి మార్గా లను ముం దుగానే తెలుసు కోవాలన్నారు.వరదల సమ యం లో తీసుకోవాల్సిన జాగ్రత్త లపై ప్రజలకు అవగాహన కల్పించు కోవా లని ప్రభుత్వ విపత్తు నిర్వహణ బృందాల హెచ్చరికలను, ఆదేశా లను ఖచ్చితంగా పాటించాలని సురక్షిత ప్రాంతాలకు వెళ్లమని చెబితే ఆలస్యం చేయకుండా వెళ్లాలన్నారు.వరద నీటిలో నడవడం లేదా వాహనాల్లో వెళ్లడం చాలా ప్రమాదకరమ న్నారు. నదులు, కాలువలు దగ్గరకు

వెళ్లవద్దనీ ప్రవాహం ఎంత బలంగా ఉందో అంచనా వేయడం కష్టతరమన్నారు వరద నీటితో కలుషితమైన ఆహారం, నీరు త్రాగవద్దని. బాటిల్డ్ వాటర్ లేదా వేడి చేసి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని లేదా ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే నీటిని త్రాగాలని ఆమె స్పష్టం చేశా రు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ వరదల వల్ల అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని, ఏదైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ వైద్యుడిని సంప్రదించడం వంటి చర్యలను పాటించాలన్నారు ఆర్డీవో వెంట. ఆయా మండలాల మండల ప్రత్యేక అధికారి ఎన్ వి సత్యనారాయణ తాసిల్దారు సుభాష్ ఎంపీడీవో తాడి ఆచారి స్పెషల్ ఆఫీసర్ ఎస్ మధుసూదన్ , ఎంఈఓ శ్రీనివాసరావు డి ఎల్ డి వో వేణుగోపాల్ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ మామిడి కుదురు తహసిల్దార్ సునీల్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసానిస్తున్న సీఎం సహాయనిధి

పర్చూరు, ఆగస్టు 19 (నవభూమి): పేద వర్గాల ప్రజలకు ఆరోగ్య రక్షణలో భాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆయన సిఫారసు మేరకు వైద్య చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) రూపంలో పలువురు రోగులకు చెక్కులు మంజూరయ్యాయి.పర్చూరు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన షేక్ జుల్ఫికర్ అలీ భుట్టోకు రూ.1,00,000, ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామానికి చెందిన గర్నపూడి మేఘనకు రూ.1,75,000, పర్చూరు గ్రామానికి చెందిన నాగళ్ళ దివ్య జ్యోతికి రూ.1,75,000, యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన గన్నమనేని వెంకటరత్నానికి రూ.70,000 సహాయం మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు స్థానిక నాయకులు, క్యాంపు కార్యాలయం ప్రతినిధులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తుందని, అవసరమైనప్పుడు సహాయనిధి ద్వారా మరింత మందికి లబ్ధి చేకూరేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని పలువురు అన్నారు.

అధ్వానంగా రహదారులు

- ఓబుళాపురం - మరియు మిద్దెల , వరికుంట్ల , నుంచి జ్యోతి క్షేత్రం నుంచి వరకు రోడ్లు గుంతలమయం
- ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న అభివృద్ధి చెందని గ్రామాలు
- పట్టించుకోని బద్వేల్ ప్రజా ప్రతినిధులు బద్వేల్ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

కాశినాయన ఆగస్టు 19 (నవభూమి):గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రధాన ధ్యాయంటు కేంద్రం ,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు నిధులు వీచించిన కాశినాయన మండలములోని కొన్ని గ్రామాల అబివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులు చేయకపోవడంతో ప్రయాణం చేయాలంటే మండల ప్రజలు నాన అవస్థలు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రము, నరసాపురం , కు వెళ్లాలంటే ప్రజలు ,విద్యార్థులు , ఉపాధ్యాయులు, రైతులు , త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. ఓబుళాపురం దగ్గర నుంచి మిద్దెల వరకు ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా అధ్వానంగా ఉండటంతో అటుగా వెళ్లే ప్రయాణికులు గుంతల మయంగా మారిన రొడ్లతో వాహన దారులు త్రీ ఇబ్బందులు గురవుతున్నారు. శిథిలమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టకపోవడంతో, ఎదురుగా వచ్చి గుంతలను గుర్తించక ప్రమాదాలు బారిన పడుతున్నారు. మరియు రోడ్ల కు ఇరువైపులా ముండ్ల పొదలు పెరిగి రోడ్ల పై కొమ్మలు రావడంతో కళ్ళకు కొట్టుకుంటున్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు.పట్టించుకోని ప్రజాప్రతినిధులు : మండలములోని స్థానిక ఎమ్మెల్సీ డీసీ గోవిందా రెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్సీ గా ఉన్న ఇక్కడి ప్రజలు సమస్యలను గాలికి వదిలేశారు అని ఆరోపణలు ఉన్నాయి. బద్వేల్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు అయినప్పటి నుంచి బద్వేల్ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలుస్తుంది. 2004 సంవత్సరంలో బద్వేల్ ఎమ్మెల్యే గా ఎన్నికైన శాసనసభ్యులు డీసీ గోవిందా రెడ్డి తదనంతరం ఎస్సి రిజర్వుడు అయ్యింది. అప్పటి నుంచి ఆయన చెప్పిన వారికే టికెట్ ఇప్పించుకుంటూ వస్తున్నారు. ఆయన నిలుపెట్టిన వారే ఎమ్మెల్యే గెలుస్తు వస్తున్నారు. కానీ బద్వేల్

నియోజవర్గానికి గాని సొంత మండలం శ్రీ అవధూత కాశినాయన మండలానికి గాని ఆయన అబివృద్ధి చేయటం లేదు అనే అభిప్రాయాలు ప్రతి ఒక మాట, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు , ఓబుపురం నుంచి మిద్దెలా , వరకు , అలాగే వరికుంట్ల నుండి జ్యోతి క్షేత్రం , (కాశిరెడ్డినాయన దేవాలయం వరకు) రోడ్లు మరమ్మత్తు కు కృషి చేయాలని మండల ప్రజలు, కోరుతున్నారు

కేంద్రంలో ఓబీసీ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్

ఓబీసీ జాతీయ సదస్సులో పాల్గొన్న బీదా మస్తాన్ రావు యాదవ్

నెల్లూరు,ఆగస్టు 19,(నవభూమి)::న్యూఢిల్లీలో జరిగిన జాతీయ వెనుకబడిన తరగతుల (ఓబీసీస్) సదస్సులో దేశ వ్యాప్తంగా ఉన్న పార్లమెంట్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సదస్సులో వెనుకబడిన తరగతుల సామాజిక న్యాయం, సాధికారత, ప్రగతికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను చర్చించారు.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ పాల్గొని, సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో 52% మంది ఓబిసిలు ఉన్నప్పటికీ,వారికి ఇంకా పూర్తి న్యాయం జరగలేదన్నారు.కేంద్రంలో వెంటనే ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు.చట్టసభల్లో ఓబీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలన్నారు.ఓబీసీల సంక్షేమం కోసం కేంద్ర బడ్జెట్‌లో కనీసం లక్ష కోట్లు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సదస్సులో తీసుకున్న తీర్మానాలను త్వరలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సమర్పించనున్నట్లు తెలిపారు.

ఆదరణలో మత్స్యకారులకు ప్రాధాన్యం: సవిత

అమరావతి-నవభూమి: 'రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఆదరణ 3.0లో మత్స్యకారులకు ప్రాధాన్యమిస్తాం' అని మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆమెను తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 'మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారు. వేటకు కావాల్సిన ఆధునిక పరికరాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేసి ఇస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబరు 217ను రద్దు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదే' అని సవిత అన్నారు.

రాష్ట్రంలో నగరాల కులానికి చెందిన వారి అభివృద్ధికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారని మంత్రి సవిత తెలిపారు. క్యాంప్ కార్యాలయంలో నగరాల కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్ మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 'నగరాలు అందరికీ ఒకేలా బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం వల్ల ప్రభుత్వ పథకాలు అందుకునే అవకాశం కలిగిందన్నారు.

ఉరవకొండలో పాలం పిలుస్తుంది

ఉరవకొండ నవభూమి:పొలం పిలుస్తుంది ఉరవకొండ న్యూస్ నవభూమి డోనేకల్లో కదర పెంచి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల అధికారి ఏవో హెచ్ పిన్నయ్య అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ అప్లై చేసుకోవడానికి 20వ తేదీ వరకు అవకాశం ఉంది అదేవిధంగా ఈ పంట నమోదు 100% పూర్తి చేయాలని వ్యవసాయ సిబ్బందికి సూచిస్తూ రైతులు ఈ పంట నమోదుకు వాళ్లే వేసిన పంటలు ఈ పంటలు నమోదు చేసుకోవాలని రైతులను కోరడమైనది ఇన్సూరెన్స్ బ్యాంకుల్లోనూ తీసుకున్న రైతుకు ఈనెల 30 వ తారీకు వరకు అవకాశం ఉందని రైతులకు కోరడమైనది మొక్కజొన్న పొలాన్ని పరిశీలిస్తూ పంట ప్రస్తుతం కంది దశలో ఉంది ఈ దశలో యూరియా 20 కేజీలు మరియు పొటాష్ 10 కేజీలు చొప్పున పై పాటుగా ఎరువును వేసుకున్నట్లయితే దిగుబడి ఎకరానికి 40 వరకు దిగుబడి వస్తుందని తెలియజేయడమైనది

నవభూమి
www.navabhoomi.in
7
విజయవాడ
బుధవారం
20 | ఆగస్టు | 2025

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

అనంతపురం, ఆగస్టు 19 నవభూమి: గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ రాకేశ్ కశ్యప్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం సింగంపల్లి తాండ గ్రామంలో బ్యాంకింగ్ సేవలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జి.నరేష్ రెడ్డితో కలిసి కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రీకెవైసి విధానం ను పరిశీలించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమాల్లో ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని, బ్యాంకు ఖాతాలు లేని వారికి బ్యాంకు ఖాతాలు తెరిపించడం, ఖాతా ఉన్నా వినియోగంలో లేకపోతే వారికి ఈ రీకేవైసీ చేయించడం తదితర సేవలు అందిస్తామని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, రూపే కార్డు యాక్టివేషన్ గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి మొబైల్ కు వచ్చే ఎటువంటి లింకులకు స్పందించకుండా ఉండాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను లబ్ధి పొందాలంటే బ్యాంకు ఖాతా ఉంటే సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

అనంతపురం ఆగస్టు 19 నవభూమి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజవర్గ టీడీపీ కన్వీనర్లతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా రూ.20వేలు మంజూరు లో భాగంగా తొలివిడుతగా రూ.7వేలు రైతు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అదే విధంగా తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి రూ.13వేలు మంజూరు చేసామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ .8700 కోట్లు తల్లి వందనం పథకం ద్వారా తల్లి ఖాతాలో జమ చేసినట్లు వెల్లడించారు. స్త్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. పెన్షన్ పెంపు కార్యక్రమంతో దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని కోరారు.అదే విధంగా టీడీపీ కార్యక్రమాలను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. పార్టీ అధిష్టానం అప్పగించిన కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో వంద శాతం పూర్తి చేసి రాష్ట్రంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్లు బోయ రామాంజనేయులు, శెట్టి వారి జయ చంద్ర , మైలే శివశంకర్ ,ఒలిపి శ్రీనివాసులు,, రామకృష్ణ, గోపాల్ రెడ్డి ,మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు మునిగి పోయిన వరి పొలాలు

చెరువులను తలపిస్తున్న వరి నారు మడులు

మాడుగుల ఆగస్టు 20 నవభూమి: మండలం లోని రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వరి పొలాలు నీట మునిగాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లొ అధిక మొత్తం లొ పెట్టు బడులు పెట్టి వరి నాట్లు వేసుకున్న రైతులకు ఈ భారీ వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలం లో కేజేపురం ఎం కోడూరు సాగరం సత్యవరం గాదిరాయి కింతలి,పొంగలిపాక , జేడిపేట , వీరవిల్లి అగ్రహారం , ముకుంద పురం , వీరణరాయణం , కోటపాడు , ఎం కె వల్లాపురం , వంటర్లపాలెం తదితర గ్రామాల్లో వున్న వరి పొలాలు వర్షాలకు నీట మునిగిపోయాయి.ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వేసిన వరి నాట్లు వేసిన మడులన్ని నిండిపోయి చెరువు లను తలపించాయి.ఈ ఏడాది మండలం లో వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారు.కురిసిన వర్షాలకు పంటలు మునిగిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వరి పొలాలు చెరువు మయంగా మారిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

కాటారం,ఆగస్టు 19 నవభూమి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల వసతి గృహాన్ని మంగళవారం రోజున కాటారం తహసీల్దార్ నాగరాజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.విద్యార్థులతో కలిసి ఇష్టాగోష్టిగా మాట్లాడారు.వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్,మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు.అలాగే బియ్యం బస్తాల్లో ఉన్న బియ్యాన్ని చూసి,బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు.అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను తహశీల్దార్ పరిశీలించారు.మెనూ ప్రకారం అల్పాహారం,మధ్యాహ్నం, రాత్రి భోజనం,స్నాక్స్ అందిస్తున్నార లేదా అని ఆరా తీశారు. కిచెన్, డైనింగ్ హాల్,స్టోర్ రూం లను పరిశీలించారు. మినరల్ వాటర్ ఇస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు.ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని విద్యార్థులకు సూచించారు.హాస్టల్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని హాస్టల్ సిబ్బంది కి సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో కాటారం తహశీల్దార్ నాగరాజు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

పుట్టపర్తి,ఆగస్టు 19 నవభూమి:విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు.మంగళవారం పాల సముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయం.. నందు విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి బడ్జెట్, అడ్మిషన్లు, సిబ్బందికి జీతాలు, స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి.. తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రతి ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యతన్నారు. సెప్టెంబర్ 2న జరగబోయే పరీక్షలకు ముందు అంటే..రేపటి నుండి పేరెంట్ టీచర్స్ మీట్ ను సమర్థవంతంగా నిర్వహించాలని..పిటిఎం ద్వారా విద్యార్థుల చదువు స్థితిగతులు,విద్యార్థుల సిలబస్, పరీక్షల టైం టేబుల్, తల్లిదండ్రులకు అర్థమయ్యేలా తెలియచేయాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో ఏ విధంగా బలోపేతం కావాలి, అనే అంశాలను స్పష్టంగా తెలియజేసి, తల్లిదండ్రుల సహకారంతో పరిష్కార మార్గాలను సూచించాలని కలెక్టర్ అన్నారు. తరచుగా పేరెంట్ టీచర్స్ మీట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థుల పఠన సామర్థ్యాలు, లోపాలు, మెరుగుదల మార్గాల గురించి తల్లిదండ్రులకూ అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు సమన్వయంతో ముందుకు సాగితేనే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందన్నారు.అలాగే విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతుల ద్వారా భోదించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రగతిపై వ్యక్తిగత శ్రద్ధ చూపించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి, సిబ్బంది నియామకానికి తన ద్వారా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమీషనర్ కు ఉత్తరం పంపించాలన్నారు. ప్రొర్జనా మైదానాన్ని కాంక్రీట్ సిమెంట్ తో ఏర్పాటు చేయాలని, విద్యార్థుల వేచి ఉండడానికి బస్ షెల్టర్, స్పీడ్ బ్రేకర్స్, క్రీడామైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాసిన్ డిప్యూటీ డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణా రావు, ఆర్ అండ్ బి ఎస్.ఈ సంజీవయ్య, కృష్ణప్ప,నాగరాజు,శశికళ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలోని వీలైనన్ని అన్ని చెరువులను కృష్ణాజిల్లాలతో నింపండి

పుట్టపర్తి ఆగస్టు 19 నవభూమి: వర్షాకాలం సీజన్లో వీలైనంత ఎక్కువగా హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలతో అన్ని చెరువులను నింపే విధంగా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సాగునీటి సంఘం అధ్యక్షులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పుట్టపర్తి ఇరిగేషన్ అధికారులు సాగునీటి సంఘం అధ్యక్షులతో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఈ వర్షాకాలపు సీజన్లో అన్ని చెరువుగట్లను పటిష్టం చేసుకోవాలని సూచించారు అంతేకాకుండా గట్లు మరమ్మత్తులు చేపట్టి హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలను వీలైనంత ఎక్కువగా చెరువులను నీటితో నింపాలని సూచించారు. అదేవిధంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ శతజయంతోత్సవాలు సమీపిస్తున్నాయని పుట్టపర్తి చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని తెలియజేసిన అధికారులకు ఆదేశించారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతాల్లో ఆక్రమించిన అక్రమ కట్టడాలను హైకోర్టు ఉత్తర్వులు మేరకు పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బాబా జయంతోత్సవాలకు చిత్రావతి సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. అదేవిధంగా చిత్రపతి పరివాహక ప్రాంతంలో వారి సహకారంతో చేపట్టిన కూడా చిల్డ్రన్స్ పార్కు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని , క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను నాణ్యంగా చేపట్టే విధంగా పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు గంగాధర్ ,జమున భాయ్ , సుధాకర్ రాజు, పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు మండలాల సాగునీటి సంఘం అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

23వ తేదీన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను

అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలి

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం,ఆగస్టు 19 నవభూమి బ్యూరో: ఈనెల 23వ తేదీన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో యాక్టివిటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్రటర్, తదితర అంశాలపై డ్వామా పిడి, జడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, డిఎల్పీఓలు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆగస్టు నెలకు థీమ్ 'వర్షాకాలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం' గా నిర్ణయించడం జరిగిందని, వర్షాకాలంలో వరదలు, నీటి నిల్వలు నివారించడం, మరియు అంటువ్యాధుల వ్యాప్తిని అరికట్టడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందులోభాగంగా మురుగునీటి కాలువలను శుభ్రపరచడం, నీటి నిల్వల నివారణ, వెక్టార్ నియంత్రణ చర్యలు, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన పర్యవేక్షణ, నివేదికను పిఆర్ వన్ యాప్ లో నమోదు చేయాలన్నారు. ఐజిఓటి కర్మయోగి కార్యక్రమం కింద ప్రతి ఉద్యోగి కూడా కొన్ని శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాల్సి ఉందని, పెండింగ్ ఉన్న అందరూ శిక్షణలు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఉదయం 6 నుంచి 7 గంటల మధ్య గార్బేజ్ తొలగింపు, ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ 100 శాతం చేపట్టేలా డిఎల్డిఓలు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఉపాధి హామీ కింద వ్యక్తిగత సోక్ పిట్లు, కమ్యూనిటీ సోక్ పిట్ల గ్రౌండింగ్, పెండింగ్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు.గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాలు (జి.ఎస్.డబ్ల్యు.ఎస్) అంశాలలో భాగంగా తల్లికి వందనం ఈకేవైసీకి సంబంధించి మదర్, చైల్డ్ ఈకేవైసీ పెండింగ్ వెంటనే పూర్తి చేయాలన్నారు. స్కూల్ చిల్డ్రన్, తల్లుల ఎన్పీసీఐ ఇనాక్టివ్ కు సంబంధించి 612 పెండింగ్ ఉన్నాయని, వాటిని 24 గంటల్లోగా పూర్తి చేయాలన్నారు. మన మిత్ర క్యాంపెయిన్ లో హౌస్ హోల్డ్ పెండింగ్ వెంటనే రేపటిలోగా పూర్తి కావాలని ఆదేశించారు. సిటిజెన్ ఈకేవైసి రిపోర్ట్ లను రోజుకు పదివేల చొప్పున లక్ష్యం నిర్దేశించుకుని పూర్తి చేయాలన్నారు. ఆధార్ సీడింగ్ వాహన్ డేటా పెండింగ్ ను పూర్తి చేసేందుకు రోజు మానిటర్ చేయాలని, ఏపీ సేవా సర్వీసెస్ చార్జీల పెండింగ్ పేమెంట్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, ఆధార్ నోడల్ అధికారి, డ్వామా పిడి, జడ్పి సిఈఓ, డిపిఓ, ఆర్డీఓలు, డిఎల్డిఓలు, డిఎల్పీఓలు, ఎంపీడీవోలు, ఈఓఆర్డీలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో మంటలు

గోనెగండ్ల-నవభూమి: ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగిన సంఘటన కర్నూలు జిల్లాలో చోటుచేసుకుంది. ఆదోని డిపోకు చెందిన సింగిల్ స్టాప్ బస్సు మంగళవారం ఉదయం కర్నూలు బయల్దేరింది. గోనెగండ్ల ఎస్సీ కాలనీకి చేరుకున్న సమయంలో డ్రైవర్ దగ్గర బ్యానెట్ నుంచి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ తిప్పన్న బస్సును నిలిపివేసి, ప్రయాణికులను దించేశారు. దీంతో పెనుప్రమాదం తప్పింది.

రూ. 4 లక్షల విలువ చేసే బంగారు నగలు స్వాధీనం

ఇద్దరు చైన్ స్నాచర్లు అరెస్ట్

అనంతపురం ఆగస్టు 19 నవభూమి క్రైమ్:అరెస్టయిన చైన్ స్నాచర్ల వివరాలు :1. కంబం నాగార్జున, ఏ నాగార్జున రెడ్డి ఏ చిన్న, వయసు 25 సం., నల్లమడ మండల కేంద్రం, శ్రీ సత్య సాయి జిల్లా (ప్రస్తుతం విజయనగర కాలనీ, అనంతపురము)2. బో జ నో ల వరప్రసాద్ ఏ ప్రసాదు, వయస్సు 31 సం., నల్లమడ గ్రామము మండలము, శ్రీ సత్య సాయి జిల్లా, (ప్రస్తుతము ఎరికల కాలనీ, హిందూపురం రోడ్డు, కదిరి టౌన్) స్వాధీనము చేసుకొన్నవి: 1.23 గ్రాముల బరువు కలిగిన బంగారు ఫైను,2. 1.5 గ్రాము బరువు కలిగిన ఒక బంగారు తాళిబొట్టు ఒక బంగారు లక్ష్మి కాసు.నేపథ్యం: ప్రస్తుతం అరెస్టయిన ఇద్దరిలో నాగార్జున, ఏ నాగార్జున రెడ్డి ఏ చిన్న ముఖ్యుడు. ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇతనికి పేకాట, మద్యం సేవించడం, తదితర వ్యసనాలున్నాయి. వీటి వల్ల అప్పులు చేశాడు. ఒకవైపు అప్పులు... ఇంకో వైపు వ్యసనాలు తీర్చుకునేందుకు సరిపడా డబ్బు ఆటో నడపడం వల్ల సమకూరేది కాదు. ఈక్రమంలో తన చిన్ననాటి స్నేహితుడు అయిన బోజనోల వరప్రసాద్ ఏ ప్రసాదు ను అనంతపురము కి పిలిపించి చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేసి సులబంగా డబ్బులు సంపాదించవచ్చు అని పథకం వేశారు. ఇద్దరు కలసి ఈ ఏడాది జూన్ 21వ తేదీన... స్థానిక నేషనల్ పార్క్ ఎదురుగా స్కూటీపై ఇద్దరు మహిళలు వెళ్తుండగా గమనించి వారిని అనుసరించారు. వీరిద్దరూ మోటార్ సైకిల్ పై పోయి స్కూటీ నడుపుతున్న ఆమెతో మోటార్ సైకిల్ వెనుక చక్రం లో గాలి తగ్గినది అని చెప్పగా ఆమె తన స్కూటి ని ఆపి క్రిందకు దిగి, వెనుక చక్రము వైపు వంగి చూస్తూ వుండగా ఆమె మెడలో వున్న బంగారు తాళి బొట్ల చైన్ ను లాక్కొని పోయి స్నాచింగుకు పాల్పడ్డారు... అరెస్ట్ వివరాలు:అనంతపురము జిల్లా ఎస్ పి ఆదేశముల పై, రాజశ్రీ అనంతపురము ఎస్‌డిపిఓ శ్రీ వి.శ్రీనివాస రావు పర్యవేక్షణలో అనంతపురము మూడవ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్, శాంతిలాల్ కి చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేసిన దొంగల గురించి రాబడిన సమాచారము మేరకు అనంతపురము మూడవపట్టణ సబ్-ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వారి సిబ్బంది సహాయంతో అనంతపురము టౌన్ లోని ఏపీఎస్ఆర్టీసీ బస్-స్టాండ్ వద్ద నిందితులను పట్టుకొని వారి నుండి చోరీ కాబడిన బంగారు ఫైను, తాళిబొట్టు, లక్ష్మికాసును రికవరీ చేసి అరెస్టు చేయడమైనది.

కేంద్ర సర్కార్ రైతు ద్రోహి

జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(19) తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం యూరియాను కేటాయించాలంటూవరంగల్ఎంపీ డా.కడియం కావ్య.డిల్లీలో నిర్వ హించిన ధర్నాలో పాల్గొన్నారు.తెలంగాణలో యూరియా కొరత సృష్టించడాన్ని నిరసిస్తూ మంగళ వారం పార్లమెంట్ ఆవరణలో ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు ఆందోళన చేపట్టారు.మావాటాను మాకివ్వండి -తెలంగాణ రైతుల్ని కాపాడండని అంటూ ప్లేకార్డును పట్టుకొని నినదించారు.ఈసంద ర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ అప్రజాస్వామిక విధానాలతో కేంద్ర సర్కార్ తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తుందని విమర్శించారు.తెలంగాణకు రావాల్సిన వాటాను కేటాయించ కుండా రైతుల్లో అయోమయం సృష్టిస్తుందని తద్వారా రాష్ట్ర సర్కర్ను బద్నాం చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతుందని వరంగల్ ఎంపీ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి అదనంగా యూరియా ఇవ్వాలని కోరడం లేదని కేటాయించిన వాటానే రిలీజ్ చేయాలనిఅడుగుతున్నట్లు చెప్పారు. తెలంగాణకు మొత్తం 8.30 లక్షలటన్నులయూరియాను కేంద్రం కేటాయిస్తే కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే రిలీజ్ చేసినట్లు చెప్పారు. ప్రతి నెలా రావాల్సినవాటా కన్నా తక్కువగా సరఫరా చేస్తూ రాష్ట్రంలో కేంద్ర సర్కారు యూరియా కొరతను సృష్టించిందని అన్నారు. కేంద్ర సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్రరైతులుఆందోళన చెందుతున్నారని అన్నారు. జూన్ చివరివారంలోకేంద్రమంత్రినడ్డాను తెలంగాణరాష్ట్ర సీఎం రేవంత్రెడ్డి కలిసిజులైలోనేమొత్తంయూరియా కేటాయించాలని కోరారని గుర్తు చేసారు. ఏనాడూ రైతుల పక్షాన నిల్చోలేని బీజేపీ ప్రభుత్వం రైతు ద్రోహి అని మండిపడ్డారు. తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.రైతుల బాధలు రాష్ట్రంలోని బీజేపి మంత్రులు ఎంపీలకు కనిపించడం లేదా?అనిఎంపీవిరుచుకుపడ్డారు. పార్లమెంట్ సమావేశాలముగింపు వరకు యూరియా కోసం మకర ద్వార్ ముందుఆందోళనచేస్తామని స్పష్టంచేశారు.

గోదావరి వరదలు ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధం కావాలి:కలెక్టర్ మహేష్

అమలాపురం .ఆగస్టు20.(నవభూమి ప్రతినిధి): గోదావరి నది ఉధృత కారణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సహాయక చర్యలకు ప్రభుత్వం . సమాయత్తం అయిందని గోదావరి వరదలను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి నది ఉధృతంకారణంగా నది తీర ప్రాంత గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గోదావరి హెడ్ వర్క్ ఇంజనీర్లను గోదావరి ఏటి గట్టు వెంబడి. బలహీన ప్రాంతాలలో ఇసుక బస్తాలు అమర్చి బలహీనంగా ఉన్న. గట్లను బలోపేతం చేయాలని హెడ్ వర్క్ ఇంజనీర్లను మంగళవారం కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు. ఏటుగట్లు వెంబడి ఎటువంటి గుండ్లు పడకుండా అప్రమత్తంగా అధికారులు వ్యవహరించాలన్నారు భారీ వర్షాలు మూలంగా పల్లపు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే అవకాశం ఉన్నాయి అని మరోవైపు గోదావరి వరద ఉధృతి పెరిగితే వీరిని సురక్షిత ప్రాంతాలకు లేదా పునర్వాస కేంద్రాలకు ముంపు బాధితులను తరలించేందుకు వీలుగా పడవలను లైఫ్ జాకెట్ తో సహా సిద్ధం చేసుకోవడంతో పాటు గజ ఈతగాలను మత్స్యశాఖ సహకారంతో నియమించి పోలీస్ యంత్రాంగం సమన్వయంతో సహాయక చర్యలకు ఒక ఉపక్రమించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు వరద హెచ్చరికలకు అనుగుణంగా సహాయక చర్యలకు వరద పరిస్థితులు నేపథ్యంలో అవసరమైతే ముంపు బాధితులకు ఆహారం సురక్షితమైన త్రాగునీరు పునరావాస కేంద్రాలలో వసతి వంటి సౌకర్యాలు కల్పనకు అధికారులు సిద్ధపడాలని సూచించారు ఇప్పటికే అమలాపురం కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారులకు క్షేత్రస్థాయి పర్యటన లు నిర్వహించి ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు గోదావరి నీటిమట్టం ప్రవాహం స్థాయి వేగం అనుగుణంగా మొదటి హెచ్చరికలో ముంపు బారిన పడే ప్రాంతాలలో అధికార యంత్రాంగం అప్రయత్నం కావాలన్నారు నదీ తీరం వెంబడి ఎవరు నదిలో స్నానాలకు వెళ్లరాదని సముద్రతీరం వెంబడి మత్స్యకారులు సముద్రంపై చేపలు వేటకు వెళ్ళరాదని ఆయన అన్నారు.